తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
మంగళవారం
25 మార్చి 2025

# మున్సిపాలిటీలను పెంచారు.. అధికారులను మరిచారు



**కొత్త మున్సిపాలిటీలకు అవసరమైన అధికార సిబ్బందిని మంజూరు చేయని గత ప్రభుత్వం**

**62 మున్సిపాలిటీలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులే 152 మున్సిపాలిటీలకు దిక్కు**

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది నియమాకాలు**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, మార్చి 24 (జనం సాక్షి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో మున్సిపాలిటీల సంఖ్యను పెంచిన అందుకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచకపోవడంతో పట్టణాల్లో అభివృద్ధి కుంటు పడిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో అవసరమైన సిబ్బంది నియామకాలను చేపట్టాలని ఆయన కోరారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ లు, పరిశ్రమల అభివృద్ధిపై జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. ముందుగా ఆయన మున్సిపాలిటీల గురించి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 62 మున్సిపాలిటీలు మాత్రమే ఉండేవి, ఆ తర్వాత బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో మున్సిపాలిటీల సంఖ్య 152 కు పెరిగిందని చెప్పారు. అయితే మున్సిపాలిటీల సంఖ్యను పెంచినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం దానికి అవసరమైనటువంటి అధికారులను నియమించలేదని, అలాగే దానికి కావాల్సిన పోస్టులను మంజూరు చేయలేదని తెలిపారు. ముఖ్యంగా మున్సిపాలిటీలలో ఉన్నటువంటి ఇంజనీర్ల సంఖ్యను పెంచడానికి ఏమాత్రం ప్రయత్నం చేయలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 62 మున్సిపాలిటీలలో పనిచేస్తున్నంటి ఇంజనీరింగ్ అధికారులే ప్రస్తుతం ఉన్న 152 మున్సిపాలిటీలో పనిచేస్తున్నారని ఈ కారణంగా అభివృద్ధి కుంటు పడుతుందని ఆయన వెల్లడించారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మంజూరు చేసినటువంటి ఇంజనీరింగ్ పోస్టులతోనే ప్రస్తుతం మునిసిపాలిటీలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆ తర్వాత ఇప్పటివరకు మున్సిపాలిటీలకు ఇంజనీరింగ్ పోస్టులను మంజూరు చేయలేదని చెప్పారు. ఈ కారణంగానే ఇంజనీరింగ్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. దీనికి ఆయన ఉదాహరణనిస్తూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉన్నటువంటి 21 మున్సిపాలిటీలకు కలిపి ఒకే ఒక్క ఈఈ ఉన్నారని అనిరుద్ రెడ్డి చెప్పారు. లక్ష జనాభా కలిగినటువంటి జడ్చర్ల మున్సిపాలిటీలో ఒక్క ఈఈ, ఒక్క డిఈ ఉండాల్సి ఉండగా ఆ పోస్టులు ఖాళీగా ఉండటంతో పాటు కనీసం ఏఈ కూడా లేని పరిస్థితి ఉందని వివరించారు. మున్సిపాలిటీలలో అవసరమైనటువంటి ఇంజనీరింగ్ సిబ్బంది నియామకాలను చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవైపు మున్సిపాలిటీల సంఖ్య పెరుగుతున్న కారణంగా పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ విభాగాలకులో పని తగ్గుతుందని గ్రామాలు నగరాలలో విలీనమైతున్న కారణంగా పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులకు పనిభారం తగ్గుతున్న నేపథ్యంలో అక్కడి ఇంజనీరింగ్ అధికారులను మునిసిపాలిటీ లకు బదిలీ చేసే విషయం గురించి కూడా ఆలోచించాలని ఆయన సూచించారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో తాగునీటి కొరత పై కూడా దృష్టి కేంద్రీకరించాలని ముఖ్యంగా అమృత్ 2.0 పథకం నత్త టనడక నడుస్తుందని అనిరుధ్ విమర్శించారు.గత ఏడాది సెప్టెంబర్ లో అమృత్ 2.0 కు సంబంధించినటువంటి పనులు ప్రారంభం కాగా ఆ పనులన్నీ 2025, మార్చ్ నాటికి పూర్తి కావాల్సి ఉండేదని అయితే ఇప్పటికి కూడా అమృత్ 2.0 పథకంలో 20 శాతం పనులు కూడా పూర్తి కాలేదని, పనులలో వేగం పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటుగా గత ప్రభుత్వ హయాంలో అన్ని మున్సిపాలిటీలలో మంజూరు చేసినటువంటి ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణాలు నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా మిగిలిపోయాయని ఈ కారణంగానే మాంస విక్రేతలు మాంసాన్ని విక్రయించుకోవడానికి తగిన స్థలం ఎక్కడ దొరకక రోడ్ల పక్కన మాంసాన్ని విక్రయిస్తుండడం తాను చాలాసార్లు చూశానని అనిరుద్ రెడ్డి చెప్పారు. ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలలోని సిబ్బంది కొరతను గుర్తించి కమిషనర్ల పోస్టులను మంజూరు చేయడం జరిగిందని 165 మందికి టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సంబంధించినటువంటి నియామకం ప్రక్రియ కూడా పూర్తి చేసిందని ప్రస్తావించారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్ నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలను కలిపి ముడా పేరుతో ఒక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశారని ఈ మూడాకు అత్యధికంగా జడ్చర్ల నియోజకవర్గం నుంచే నిధులు సమకూరుతాయని ఆయన చెప్పారు. గత ఏడాదిలో జడ్చర్ల నియోజకవర్గం నుంచి ముడాకు 30 కోట్ల నిధులు సమకూరాయని అయితే ఆ నిధులలో జడ్చర్ల నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా పూర్తిగా మహబూబ్నగర్ పట్టణానికే ఆ నిధులను ఖర్చు చేసే విధంగా అప్పటి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముడాకు అనుమతిచ్చారని విమర్శించారు. అయితే ఈ నిధుల వినియోగంలో కూడా భారీ స్థాయి అవినీతి జరిగిందని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు.

## విద్యార్థికి నగదు పురస్కారం అందించిన ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** మండలంలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దివంగత రాంపురం సిద్రంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంపురం సదాశివరెడ్డి ఓ విద్యార్థికి నగదు పురస్కారం అందించారు.రాంపురం కుటుంబంలోని పిల్లలు గత 20 సంవత్సరాల నుంచి వరుసగా పట్టణంలోని శ్రీ హంసవాహిని పాఠశాలలో విద్యాబోధన చేశారు.ఈ క్రమంలో తండ్రి జ్ఞాపకార్థం ఏటా ఆ పాఠశాలలో టాపర్ గా నిలిచిన విద్యార్థికి పదవ తరగతికి సంబంధించిన పూర్తి ఫీజు చెల్లిస్తామని ప్రకటించారు.ఈ క్రమంలో 2024-25 విద్యా సంవత్సరంలో హెూమ్ ఎగ్జామ్స్, రివిజన్ టెస్టులు, గ్రాండ్ టెస్ట్, ప్రీ ఫైనల్ తో పాటు పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన వతుగుండ్ల గ్రామానికి చెందిన నితిన్ కుమార్ కు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి చేతుల మీదుగా నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించాలని సూచించారు. విద్యార్థి దశలోనే చదువుతోపాటు క్రమశిక్షణ, దేశభక్తిని కలిగి ఉండాలని తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, డిసిసి మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, పెరెంట్ నర్సింలు, నిర్వహకులు రామపురం వీరేశ్వర్ రెడ్డి, సంపత్ కుమార్, వత్తుగుండ్ల మాజీ సర్పంచ్ హన్మంతు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా చింతలముని,నల్లారెడ్డి రథోత్సవం



**మల్దకల్ మార్చి 24(జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో సోమవారం చింతల ముని,నల్లారెడ్డి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 10 గంటలకు బిందె సేవ,రాత్రి 8 గంటలకు రథోత్సవాన్ని గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు లాగి తిరిగి యధా స్థానానికి చేరుకునుంది. పెద్ద ఎత్తున బాణసంచాలు కాలుస్తూ రథోత్సవం ముందుకు సాగింది. దేవాలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు.గద్వాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కర్నూల్,రాయచూర్,గద్వాల్ పాల్వాయి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ ఉత్సవాలు గ్రామ ప్రజలు, పెద్దలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి,వీ హెచ్ పి నాయకులు పాండురంగారెడ్డి, విక్రమ్ సింహారెడ్డి,సందీప్ రెడ్డి, పూజార్లు పాండు,మాల ప్రభాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

### కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య

**గద్వాల్ రూరల్ మార్చి 24 (జనంసాక్షి) :** మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం అని కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య అన్నారు. సోమవారం గద్వాల మండలం గుంటుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణయ్య మాట్లాడుతూ యువత మత్తుమదార్థాలు పొగాకు,గంజాయి,అలవాటు పడి మీ భవిష్యత్తు ప్రమాదంలో నెట్టు వేయబడుతుందని అదేవిధంగా సామాజిక మాధ్యమాలు సామాజిక బాధ్యత ప్రజల్లో చైతన్యం ద్వారా గద్వాల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే ప్రయత్నంలో ప్రతి ఒక్కరు భాగ్య స్వామ్యం కావాలని,విద్యార్థులు యువత చెడుదారిన పోకుండా ప్రయత్నాలు చేసే భాగంగా డి అడిక్షన్ సెంటర్, ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే డయల్ 100కీ లేదా 1908,14446 సమాచారం ఇవ్వాలని మహిళ సాధికారత కేంద్రం నుంచి సుకన్య మాట్లాడుతూ సమృద్ధి యోజన పథకం ద్వారా 10సంవత్సరాల లోపు ఆడపిల్లలకి పోస్ట్ ఆఫీస్లో ప్రతినెల సేవింగ్ అమౌంటు కట్టుకోవడం జరుగుతుందన్నారు.బాల్య వివాహాలు చేయడం నేరం 18 సంవత్సరాల అమ్మాయికి 21 సంవత్సరాల అబ్బాయికి కనీస వయసు వచ్చిన తర్వాత వివాహం చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శశికళ,ఉమెన్ హబ్ నాగరాజు,అంగన్వాడీ టీచర్,ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి



**మునిపల్లి మార్చ్ 24( జనం సాక్షి) :** ఎండాకాలంలో మునిపల్లి మండల వ్యాప్తంగా మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మల్లారెడ్డి పేట గ్రామంలో నీటి సమస్య పరిష్కారం కోసం బోర్ వేయించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడ కూడా మంచి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండలంలోని మల్లారెడ్డిపేట్ గ్రామంలో బోర్ వేయించడం జరిగిందని అన్నారు. ఇంకా మండలంలో ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే ఆయా గ్రామాలలో బోర్లు వేయించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ఆందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు మాధవ రెడ్డి, యూత్ అధ్యక్షులు సురేష్, మాజీ ఉప్ప సర్పంచ్ మొగులయ్య, సీనియర్ నాయకులు రాములు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**టేక్మాల్, మార్చ్ 24 (జనం సాక్షి) :** టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో గౌడ కాలనీ, పోగులంపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఐదు లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, సుధాకర్, సాగర్, జోగిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేష్ గౌడ్, పాపయ్య, కిషోర్, శివశంకర్, సక్రు, శివ గౌడ్, సందీప్ గౌడ్ యాదయ్య, కిష్టయ్య, నారాయణ, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

### ప్రజావాణికి 85 దరఖాస్తులు

### అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ధరణి సమస్యలు- 30, పెన్షన్-03, ఇందిరమ్మ ఇల్లు-03, ఉద్యోగ ఉపాధి పై-02, ఇతర సమస్యలు-47 మొత్తం ఈరోజు 85 దరఖాస్తులు ప్రజల నుంచి అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# వేతనాల సాధన కోసం చలో హైదరాబాద్



**వనపర్తి,మార్చి24 (జనంసాక్షి) :** గత తొమ్మిది నెలలుగా బకాయిపడ్డ గ్రామ పంచాయతీల కార్మికుల వేతనాల సాధన కోసం నేడు సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు. సుగ్రీవుడు, యాదగిరి వెల్లడించారు.

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలో పంచాయతీ ఉద్యోగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత తొమ్మిది నెలల నుండి వేతనాలు ఎస్టీవోలో జమ చేసిన చెక్కులు పాసుగాక పైనుండి నిధులు రాక ఆరు నుండి తొమ్మిది నెలల వరకు వేతనాలు బకాయి పడ్డాయని, అనేకమార్లు అధికారులు కలిశామని, ధర్నాలు చేస్తేనే తప్ప వేతనాలు చెల్లిస్తున్నారు, లేదంటే బకాయి వేతనాలు అలాగనే ఉంటున్నాయని అన్నారు. జనవరి 2025 నుండి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేశారని, కాని మార్చి నెల వచ్చినప్పటికీ అమలు గాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల గత ఐదు సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నామని, రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈనెల 25న చలో హైదరాబాదు కార్యక్రమం నిర్ణయించడం జరిగినదని తెలిపారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లింపులు చేయాలని, 51 జీవో సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కారో బార్ బిల్ కలెక్టర్ లకు, ప్రత్యేక స్టేటస్ ఇయ్యాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని అసెంబ్లీ లోనే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, చేయాలని వేతనాలు ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలన్న డిమాండ్లతో నిర్వహిస్తున్న ధర్నాకు పంచాయతీ ఉద్యోగ, కార్మికులు ఇందిరా పార్కులో ఉదయం 11 గంటల వరకు చేరుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## కురుస్తున్న అకాల వర్షాలతో ఆరుతడి పంటలకు తీవ్ర నష్టం



**న్యాల్ కల్, మార్చి 24, (జనం సాక్షి) :** ఈ ఏడాది అధిక వర్షాలతో ఖరీఫ్ పంటల సాగుకు వ్యయం అధికమవ్వడం, దిగుబడి అధికంగా తగ్గిపోవడంతో అధిక మొత్తంలో రైతులు, కౌలు రైతులు నష్టపోయారు. ఆరుతడి పంటలుగా రవి సీజన్ లో సాగు చేసిన పంటలపై ఆశలు పెట్టుకున్న అన్నదాతలకు తాజాగా కురిసిన అకాల వర్షాలతో నష్టపోవడంతో పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. గత మూడు రోజులుగా మండలంలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులు, మోస్తారు భారీ వర్షాలు కురవడంతో ప్రధానంగా జొన్న, సాయి జొన్న, మొక్కజొన్న, శనగ, మిర్చి, ఉల్లి, టమాట, తదితర పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. ఆరుతడి పంటలతో పాటు కొంతమేర కోత దశకు ఉన్న మామిడి, కోత దశకు వచ్చిన చింత చెట్లకు అధికంగా నష్టం వాటిల్లింది. న్యాల్ కల్ కు చెందిన రైతు పట్లోళ్ల విట్టల్ రెడ్డి ఎకర భూమిలో సాగులో ఉన్న సాయి జొన్న పంట నేల వారింది. రైతు బొల్లి కాశప్పకు చెందిన సాగులో ఉన్న మిర్చి పంటకు నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. న్యాల్ కల్ తో అత్తునూర్, డప్పూర్, వడ్డీ, హద్దునూర్, గంగువార్, మామిడిగి, రేజింతల్, టేకూర్, తాటిపల్లి, తదితర గ్రామాల్లో సాగులో ఉన్న పలు ఆరుతడి పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు.

## వార్డు సమస్యలు పరిష్కరించాలని నిరసన



**జడ్చర్ల, మార్చి 24 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నాగసాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు సోమవారం వార్డు కౌన్సిలర్ నవనీత ఇంటి ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పి. జగన్ మాట్లాడుతూ వార్డులో ప్రధాన సమస్యలైన డ్రైనేజీ అస్తవ్యస్తంగా, రోడ్లు గుంతల మయం కావడంతో వాహనాదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మంచినీటి సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే పై సమస్యలను పరిష్కరించాలని, పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కౌన్సిలర్ కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు, సుందరమ్మ, సాయిలు, నర్సింలు, శ్యాంసుందర్, నాగయ్య, గణేష్, శంకరయ్య, బాలమ్మ, సరస్వతి, కళ్యాణి, శాంతమ్మ, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### కంటి సమస్యతో బాదపడుతున్న 25మందికి ఆపరేషన్లు

**మునిపల్లి మార్చి 24( జనం సాక్షి) :** మునిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామంలో యునైటెడ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సోమవారం లయన్స్ క్లబ్ సాదురాం కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి వృద్దులు పెద్ద ఎత్తున హాజరై కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు. 25మంది





కంటి సమస్యతో బాదపడుతున్నందున కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్ లోని సాధారం కంటి ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్లు వైద్యులు తెలిపారు. అలాగే రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి సహకారంతో కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనైటెడ్ స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం, డైరెక్టర్ అరుంధతి, వేస్టేజ్ విన్నింగ్ టీం ప్రతినిదులు పెంటారెడ్డి, రాజేంద్రప్రసాద్, యాదగిరి, వైద్యులు భగవత్, శ్వేత, తాహెజలాల్, స్కూల్ ప్రిన్సిపాల్ షౌకత్ అలీ, సిబ్బంది పెద్దలోడి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవును.. మనం టిబిని అంతం చేయగలం

### క్షయ నిర్మూలనలో అందరూ సహకరించాలి : క్షయ రహిత జిల్లాగా చేయడమే వైద్య సిబ్బంది లక్ష్యం

**నాగర్ కర్నూల్, ఆర్సీ, మార్చి24(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ సోమవారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయ (పాత కలెక్టరేట్) ఆవరణలో నేడు ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ప్రపంచ టిబి నిర్మూలన దిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. తదినంతరం అందరిచే క్షయ నిర్మూలనయే ప్రతి ఒక్క వైద్య సిబ్బంది జీవిత ఆశయమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి. ఎం. హెచ్. ఓ మాట్లాడుతూ, క్ష వ్యాధి లక్షణాలు అయిన రెండు వారాల నుంచి ఎడతెరిపిలేని దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, బరువు మరియు ఆకలి తగ్గిపోవడం, కళ్ళేలో రక్తం పడడం తదితర లక్షణాలు, సంపూర్ణచికిత్స గురించి క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు. ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ అభియాన్ వందరోజుల నిక్షయ్ శివిర్ లో 250 క్యాంపులు నిర్వహించి 1,37,325 అనుమానితులను (మధుమేహ వ్యాధిగ్రస్తులు, పొగ తాగేవారు, క్షయవ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు, మద్యపానం చేసే వారు తదితర) పరీక్షించి, ఎక్స్ రే 7717, సీబీ నాట్ కళ్లె పరీక్షలు 2061, మైక్రోస్కోపిక్ కళ్ళే పరీక్షలు 250 మందికి జరిపి కొత్తగా 511 క్షయ




వ్యాధిగ్రస్తులను గుర్తించి, వెంటనే చికిత్స ప్రారంభించారు. క్షయ వ్యాధి సంపూర్ణ చికిత్సతో పూర్తిగా నయమవుతుంది, క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల మంచి పౌష్టికాహారం తీసుకోవాలనీ ప్రతినెల వారి బ్యాంక్ అకౌంట్ లో వెయ్యి రూపాయలు జమ చేస్తున్నాము. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అపోలో హాస్పిటల్ వారు, నాట్కో ఫార్మసూటికల్ కంపెనీ వారు నిక్షయ మిత్రగా జిల్లా కలెక్టర్‌తో ఒప్పందం చేసుకున్నారు. ఈ రెండు సంస్థల వాళ్ళు ప్రతినెల క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్టును అందజేస్తున్నారు. వీటిని వాడడం వల్ల క్షయ వ్యాధిగ్రస్తులు తొందరగా కోలుకుంటారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ అవును మనము టి .బి ని అంతం చేయగలం అనే అంశాన్ని ప్రతిపాదించింది. ఈ వందరోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో ఉత్తమ ఎస్ టి ఎల్ ఎస్ గా రాజ్ కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా నుండి రీజినల్ డైరెక్టర్ డాక్టర్అనురాధ మరియు జాయింట్ డైరెక్టర్ రాజేశం నుండి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవికుమార్, వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ అభిరామ్, డాక్టర్ వాణి, డి పి ఒ రేణయ్య, ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఎస్ టి ఎస్ శ్రీను, ఆరిఫ్ ఖాన్, ముక్తార్, ఎస్ టి ఎల్ ఎస్ రాజ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ సత్యారెడ్డి, ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షా సరళిని ఆమె పరిశీలించారు.కేంద్రంలో విద్యార్థుల హాజరు శాతం గురించి సీ ఎస్ ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని ఓ గదిలో బియ్యం బస్తాలు నిల్వ చేసిన స్థలంలోనే పెయింటింగ్ (కలర్) డబ్బాలు ఉండటం గమనించిన కలెక్టర్ వెంటనే వాటిని అక్కడి నుంచి తీసి వేయాలని ఆదేశించారు.

## పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యం



**జడ్చర్ల, మార్చి 24 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేటు పాఠశాల బస్ వెనుక భాగంలో అద్దం లేకుండా సోమవారం విద్యార్థులను తరలించడం పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కనబడుతోంది. ఇలా అద్దం లేకుండా బస్సు నడిపితే విద్యార్థులకు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్యార్థులకు, పోలీసుల విధులపై అవగాహన


**కృష్ణ, మార్చి 24 (జనంసాక్షి) :** మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కున్సి గ్రామం, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా సోమవారం కృష్ణ పోలీస్ స్టేషన్ కు వేళ్లారు. ఈ సందర్భంగా కృష్ణ ఎస్సై పోలీస్ స్టేషన్లో పోలీసులు నిర్వహించే విధుల పైన అవగాహన కల్పించారు. పోలీసులు నిర్వర్తించే విధుల పైన, అత్యవసర సమయంలో డయాల్ 100 కాల్స్ పై, పోలీస్ స్టేషన్లో వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం చేరవేసే విధానం, పోలీస్ స్టేషన్లో (5ఎస్ విధానం) ఆఫీస్ ఫైల్స్ క్రమబద్ధతిగా ఉంచే విధానం, జనరల్ డైరీ, ఎఫ్ ఐఆర్, ఏ విధంగా నమోదు చేస్తారని, ఎలాంటి కేసులు ఎక్కువగా వస్తాయి అని, పోలీస్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు.



సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మీ ఇంటి పక్కల మీ బంధువులు స్నేహితులు సైబర్ క్రైమ్ గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు, బాల కార్మిక వ్యవస్థ, పోలీస్ చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని, ఉన్నత చదువులు చదివడం వల్ల మంచి ఉద్యోగాలు వస్తాయని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ గంజాయి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుంజెటీలో ఘనంగా శ్రీ మానసాదేవి వార్షికోత్సవ వేడుక





**న్యాల్‌కల్, మార్చి 24, (జనంసాక్షి) :** మండలంలోని గుంజేటి గ్రామ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రం ఆవరణలో ఉన్న శ్రీ మానసా దేవి ప్రథమ వార్షికోత్సవ వేడుకను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం గ్రామానికి చెందిన దంపతులు పట్లోళ్ల శివశంకర్ – వినీతా పాటిల్, పట్లోళ్ల మహేష్ – నిఖితా పాటిల్ దంపతులు దేవికి గౌరీ, గణపతి పూజ, పుష్ప, ఫలార్చన, మహా మంగళహారతి, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామానికి చెందిన పలువురు భక్తులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మానసా దేవిని దర్శించుకున్నారు. అనంతరం మహా ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక భక్తులు వీరన్న, ప్రభాకర్, ధర్మన్న, రాములు, శ్రీనివాస్, సతీష్, బాలు, మహేష్, ధనరాజ్, శ్రీకాంత్, జగదీష్, సునీల్ దత్తు, శ్రీధర్, తదితరులు హాజరయ్యారు.

## ఖిల్లా పోలీస్ స్టేషన్‌కు స్మార్ట్ టీవీ వితరణ



**ఖిల్లా ఘనపురం, మార్చి 24 (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరా పర్యవేక్షణ నిమిత్తం సోమవరం బిజెపి పార్టీ మండల యూవ మోర్చా ప్రధాన కార్యదర్శి నాయకులు సిరిసాల సాయినథ్ తనా సొంత ఖర్చులతో 42 ఇంచుల కలర్ స్మార్ట్ టి వీ , సిల్లింగ్ ఫ్యాన్ ను ఎస్సై సురేష్ గౌడ్ కు అందచేశారు. గ్రామ ప్రజలా అవసరాల దృష్ట్యా తనవంతు సహాయం చేశానని సాయినాథ్ అన్నారు. ఈ సందర్భంగా సాయినాథ్‌ను ఎస్సై సురేష్ గౌడ్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బురాన్ శ్రీను, విప్పాటూరి విక్రమ్, వడ్డే శాంత్తయ్య, కోరిగేలా గోపాల్, పల్లటి నవీన్ , గోపాల్ , రామన్ గౌడ్ , కమ్మరి వంశీ ,తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల కోసం రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అంబలి ఏర్పాటు చేయడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కి వచ్చే ప్రజలు, మిగతా వాళ్ళు అందరూ వేసవిలో చల్లద నానికి అంబలి తాగాలని ఆమె తెలిపారు.ఈ కార్య క్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కె. సుదర్శన్ రెడ్డి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఆత్మారాం ఏడ్కే, కన్న జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మక్తల్, మార్చి 24 (జనంసాక్షి) :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్న సంఘటన ఊట్కూర్ మండలంలోని అవుసులోనిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణంరాజు తెలిపిన వివరాల ప్రకారం ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను అవుసులోనిపల్లి గ్రామ శివారులో ఇసుక లోడ్ తో ఉన్న ట్రాక్టర్ ను పట్టుకోనీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం అవుసులోనిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కమ్ డ్రైవర్ సాలా రాము అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కోటకొండలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముదిరాజ్ సంఘం 20 వేలఆర్థిక సాయం



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు కోసం కోటకొండ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 20వేల ఆర్థిక సహాయాన్ని రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రాముడు కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాముడు కోటకొండ ముదిరాజ్ సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఇంకా చాలా ప్రముఖులు యువకులు ఉన్నారు వాళ్ళు కూడా వారికి తోచిన సాయం చేస్తే గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే గ్రామాలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడవచ్చని అన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎదురింటి శ్రీను ఎద్ల రాజు దస్తప్ప కావలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి రూ.25000 విరాళం




**నంగునూరు మార్చి 24 జనం సాక్షి :** మండల కేంద్రమైన నంగునూరులో ఎస్సీ కాలనీలో మాదిగ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి యువ నాయకుడు వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.25 వేల విరాళం అందించారు. ఈ మేరకు సోమవారం మాదిగ కమ్యూనిటీ నేతలకు విరాళం అందించారు. విరాళం అందించిన రాజేశ్వర్ రెడ్డికి మాదిగ కమ్యూనిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి బాలరాజు, దేవులపల్లి బిక్షపతి, భూమయ్య, బాలయ్య, కనకరాజు, మహేందర్, చంద్రయ్య, రాజేల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన టిఎస్ఈఈయు ఎస్ఈని కలిసిన ఐఎన్టియుసి నాయకులు



**గద్వాల్ రూరల్ మార్చి 24(జనంసాక్షి) :** టీఎస్ఈఈయు 327 ఐఎన్టియుసి తరుపున గద్వాల్ జిల్లా ఎస్ఈగా వచ్చిన శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సంస్థ కోసం కష్టపడి పనిచేయాలని వినియోగదారులకు నాణ్యమైన కరెంటు అందిస్తూ వారికి సక్రమమైన సేవలు అందించాలని మన జోగులాంబ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఉద్యోగస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అశోక్, సలీం, భాస్కర్, దేవేంద్ర, ఉదయ్, కిరణ్, మురళి, సురేష్, రాజశేఖర్, కృష్ణ, నగేష్, వెంకటేష్, నవాజ్, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బీసీలంతా ఏకమై తగిన గుణపాఠం చెప్తాం

- బీసీలను ఆర్థికంగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీసీలకు బడ్జెట్లో లక్ష 30 వేల కోట్లు కేటాయించాలి
- నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్

**కల్వకుర్తి మార్చ్ 24 (జనంసాక్షి) :** బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికంగా రాజకీయంగా మోసం చేస్తుందని ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ అన్నారు.కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న తెచ్చిన బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 56% ఉన్నారని చెప్పి మూడు లక్షల కోట్ల పైగా విడుదల చేసిన బడ్జెట్లో కేవలం 11 వేల కోట్లు ఇవ్వడం దారుణమని అన్నారు. ఈ రాష్ట్రంలో బీసీలు 56% ఉన్నప్పుడు బడ్జెట్లో వారికి 1,50,000 కోట్లపైగా కేటాయించాల్సింది పోయి కేవలం ముష్టి విసిరేసినట్టు 3.6% బడ్జెట్ ని బీసీలకు కేటాయించడం ద్వారా బీసీల మీద ఈరాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న కక్ష మరొకసారి బయటపడింది అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు నేను గొప్ప చేశానని చెప్పుకుంటూ మాటల కోతలే తప్ప చేతలు లేవని మరోసారి తేటతెలమైంది తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పినారు కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో బీసీలకు మీరన్న ప్రకారం 42 శాతం అంటే లక్ష 30 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం అని లేకపోతే మేము పోరాటం ద్వారా బీసీలకు అండగా నిలబడతామని హెచ్చరించారు. బీసీలకు మీరు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో తూతు మంత్రంగా బిల్ పాస్ చేసి కేంద్ర ప్రభుత్వం పైకి నెట్టడం అనేది మీరు చేతులు దులుపుకున్నట్టుగా మాకు అర్థమవుతుంది అని మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు.రాబోయే స్థానిక ఎలక్షన్లో బీసీలు అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా రాకుండా బిసి సంఘాలు అన్నీ కూడా తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.




ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, మాజీ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ చందు ముదిరాజ్, బీజేవైఎం జిల్లాజనరల్ సెక్రటరీ ధన్నోజు నరేష్ చారి, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాయని రాజశేఖర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీధర్, నాయకులు పుట్ట చంద్రశేఖర్, నాప శివ, అరవింద్ రెడ్డి, చింటూ, చారి, తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు కిట్లను పంపిణీ చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** క్షయ వ్యాధి నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా వైద్య, ఆరోగ్య కేంద్రంలో సోమవారం క్షయ వ్యాధి రోగులకు వ్యాధి నివారణకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వంతో పాటు అందరూ కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి బారినపడిన వారు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకుంటూ వ్యాధి నయం అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ కె.సౌభాగ్యలక్ష్మి, వైద్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, సూర్యకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రసాద్, అధిక సంఖ్యలో పారామెడికల్ సిబ్బంది, రోగులతో పాటు కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, నర్సింహులు, ఎం.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## వరల్డ్ టీబి డే సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ఏఎన్ఎం చెప్యాల బాల్ లక్ష్మి

**నంగునూర్, మార్చి 24 (జనంసాక్షి) :** నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల బాల్ లక్ష్మి రాజగోపాల్పేట పి హెచ్ సి, సబ్ సెంటర్ వెల్కటూర్ లో సెకండ్ ఏఎన్ఎం గా పనిచేయడం జరుగుతుంది. వరల్డ్ టీబీ డే సందర్భంగా టీబీ పేషెంట్లకు టైం టు టైం మెడిసిన్ అందిస్తూ ఉత్తమ సేవలు చేసిన సందర్భంగా సిద్దిపేట డివిజన్ స్థాయిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు ను ఏఎన్ఎం చెప్పాలా బాల్ లక్ష్మికి ఇవ్వడం జరిగింది.

# బాధితులకు సత్వర న్యాయం చేయాలి : ఎస్పి యోగేష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం అందించాలని నారాయణపేట ఎస్పి యోగేష్ గౌతం పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజల సౌక ర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా,జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని అన్నారు.

# సింగతంలో బీరప్ప దేవుని కళ్యాణ మహోత్సవం

**రాయికోడు, మార్చి 24, (జనం సాక్షి)** మండల పరిధిలోని సింగితం గ్రామంలో శ్రీ శ్రీ బీరప్ప స్వామి కామరది దేవిల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం దేవాలయం వద్ద బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కురుమ సంఘం జిల్లా, తాలూకా నాయకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గొల్ల బీర్ల కళాకారుల డోలు వాయిద్యాల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికోడు, మునిపల్లి మండలాల తాజా మాజీ జడ్పిటిసిలు మల్లికార్జున్ పాటిల్, మీనాక్షి సాయికుమార్, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ఆర్ రాజకుమార్, మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్, బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, మాజీ సర్పంచులు ఆర్ అంబన్న, సంతోష్ పాటిల్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, కురుమ సంఘం సీనియర్ నాయకులు ఆవుగొండా ప్రభాకర్, మునిపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు తాటిపల్లి మల్లేశం, కురుమ సంఘం నాయకులు అడివయ్య, తులిజన్న, కాంగ్రెస్ నాయకులుఎండి రఫీక్, బాలయ్య, వీరేశం, పలువురు కురుమ సంఘం గ్రామ పెద్దలు ఆయా గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే సమ్మెకు వెళ్తాం

### రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు

**నర్సాపూర్, మార్చి 24 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు డిమాండ్ చేశారు, సోమవారం నర్సాపూర్ ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తే రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరిస్తామని క్వింటాల్కు 300 రూపాయలు,5000 గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ ఒకటి నుండి సన్నబియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు, అలాగే రైతులకు,మహిళలకు, యువకులకు, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ ఇచ్చిన హామీలను పరిష్కరించకుంటే మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అంచలంచలుగా వివిధ రకాలుగా ఆందోళన చేస్తామని అవసరమైతే సమ్మెకు వెళ్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి గోదాంలో బియ్యం తుకం వేసి ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని ప్రతి గోదాములో వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## పరమసద్గురు శ్రీ గజానన్ మహారాజ్ పాదుకలు సంగారెడ్డికి రాక



**సంగారెడ్డి, మార్చి 24( జనం సాక్షి) :** విశ్వ ఫౌండేషన్ మహారాష్ట్రలోని అక్కల్ కోట్ నివాసి, సత్యధర్మ ప్రణీత పరమసద్గురు శ్రీ గజానన్ మహారాజ్ యొక్క పవిత్రమైన చైతన్య పాదుకలు ఏప్రిల్ 1వ తేదీన సంగారెడ్డికు రానున్నాయని నిర్వాహకులు తెలిపారు. పరమసద్గురు ప్రపంచవ్యాప్తంగా కల్కి అవతారునిగా ఆరాధింప బడుతున్నా, ప్రేమతో శ్రీజీ అని పిలవబడుతున్నారు. శ్రీవారు మానవ సంక్షేమం కోసం పంచ సాధన మార్గం (ఐదు మార్గాలు) రూపంలో వేదాల శాశ్వత సందేశాన్ని పునఃప్రతిష్ఠించారు. వీటికి సంబంధించిన పాదుకలు ఏప్రిల్ 1న సాయంకాలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పురుషోత్తమ్ జీ మహారాజ్ వారు ఒక విలువైన ప్రసంగంతో దర్శనమిస్తారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల పి. ఎస్. ఆర్. గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 4:00 గంటల ప్రారంభమవుతుంది. దీనికి సంబంధించిన కరపత్రం సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు కు రుద్రప్ప, సంగమేశ్వర్లు ఆహ్వానం పలికారు.

## విద్యుత్ షాక్‌తో మూడు గేదేలు మృత్యువాత



**సదాశివపేట మార్చి 24(జనం సాక్షి) :** విద్యుత్ షాక్ తో మూడు గేదెలు మృతి చెందిన ఘటన సదాశివపేటలో సోమవారం జరిగింది. సదాశివపేట పరిధిలోని శ్రీ వెంచర్ అనుకొని ఉన్న పంట పొలాలలో గత రెండు రోజులుగా గాలులకు విద్యుత్ తీగలు కింద పడిపోయి ఉండగా, సోమవారం నాడు ఆత్మకూర్ గ్రామ చెందిన రైతు సురేష్ సదాశివపేట లో నివాసం ఉంటు గేదెలు మేపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. అతనికి చెందిన మూడు గేదెలు మేత కోసం అటుగా వెళ్లి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే గేదెలు మృతి చెందాయని రైతు వాపోయాడు. మృతి చెందిన గేదెల విలువ 3 లక్షలు వరకు ఉంటుందని స్థానికులు వివరించారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన నవీన్ గుప్తా



**శివ్వంపేట, మార్చి 24 జనంసాక్షి :** మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన మన్నె రామమ్మ పది రోజుల క్రితం పాము కాటుతో మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ సీనియర్ నేత నవీన్ గుప్తా సోమవారం బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేయించారు. అదేవిధంగా మండల పరిధిలోని చండి గ్రామంలో ఇటీవల మరణించిన బానూరి చంద్రాగౌడ్ కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా 5 వేల రూపాయలు గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాగౌడ్, గ్రామ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, సతీష్, బలవంత్ రెడ్డి, భూపాల్ రెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశల అక్రమ అరెస్టులు తగవు

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి



**శివ్వంపేట మార్చి 24 జనంసాక్షి :** బడ్జెట్ లో నిర్ణయిత కచ్చిత వేతనం రూ 18 వేలు కేటాయించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం ఛలో కమిషనరేట్ వెళ్తుండగా అక్రమంగా అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తగదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు నిర్ణయిత వేతనం 18 వేల రూపాయలు ఈ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదన్నారు. ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ 50 లక్షలు వర్తింపచేయాలని, అదనపు పనులకు, అదనపు వేతనం ఇవ్వాలని పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,పండగ సెలవులు, ఆశలకు పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఆశలు అరెస్టు అయ్యారని వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీరప్ప కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే



**సిర్గాపూర్, మార్చి 24 (జనం సాక్షి)** సిర్గాపూర్ మండలంలో గారిడేగవ్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న బీరప్ప స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి, వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి ,మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్లు బాలాజీ రావు,కేరోబా రావు, పండరి గోండ, కురుమ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## పత్రికా విలేకరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సిర్గాపూర్ మార్చి 24 (జనం సాక్షి) :** మండల దినపత్రిక విలేకరి కంతి శ్రీనివాస్ (కంగ్టి)కు ఇటీవల కంటి శాస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నరు. అయన తో పాటు శ్రేయ రెడ్డి, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ సహకారంతో బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ




**చేర్యాల (జనంసాక్షి) మార్చి 24 :** చేర్యాల మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరులో బస్టాండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత కొన్ని ఏళ్లుగా బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన లయన్స్ క్లబ్ ప్రతినిధి గ్రామానికి చెందిన ఆకుల రమేష్ గౌడ్ బస్టాండ్ నిర్మాణానికి ముందుకొచ్చి వారి సహకారంతో సోమవారం చేర్యాల లైన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ వీరబత్తిని సత్యనారాయణ, ముస్త్యాల బాల నర్సయ్య తో పాటు ఆకునూరు గ్రామ రాజకీయ నాయకులు, గ్రామస్తుల సమక్షంలో భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. బస్టాండ్ నిర్మాణ దాత ఆకుల రమేష్ గౌడ్ కు, చేర్యాల లయన్స్ క్లబ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అదనపు జిల్లా పీపీని సన్మానించిన జూనియర్ న్యాయవాదులు



**నంగునూరు మార్చి 24 జనం సాక్షి :** జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన సీనియర్ న్యాయవాది సాదుల ఆత్మ రాములును సోమవారం జూనియర్ న్యాయవాదుల సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆత్మరాములు మాట్లాడుతూ ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలు స్వప్రయోజనాలకు వాడుకోకుండా న్యాయబద్ధంగా వ్యవహరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సయ్యద్ రియాజొద్దీన్, ఐరేని రాజ్ కుమార్, లక్ష్మీనారాయణ, పుణేందర్, నరేష్, అనురాధ, నాగపూజ, లావణ్య న్యాయవాదులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ

## చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం గౌడ్

## ఆకునూరులో సీసీ రోడ్ల ప్రారంభం



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 24 :** సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ కానున్నట్లు చేర్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాల బాల రాజు అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రాజేశ్వర్ రెడ్డి సహకారం తో మంజూరు చేసిన సీసీ రోడ్డు పనులను సోమవారం ఆకునూర్ గ్రామంలోని 1వ వార్డులో భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వంగాల శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోతిదాసు, గ్రామ ఉపాధ్యక్షులు శనిగం రమేష్, మంతపురి సత్యనారాయణ, రణం ప్రశాంత్, ముచ్చాల వంశీ, తోళ్ల సత్యం, కోతి ఏబు, కంతుల రాజు, ఎండి అక్బర్, గ్రామస్తులు తౌట విజయ్ కుమార్, చిగుళ్ల బాలరాజు, పోశయ్య, హరికృష్ణ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘము కమిటీ నియామకం



**పాపన్నపేట,మార్చి 24(జనంసాక్షి) :** మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని పాపన్నపేటలో సోమవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా కొత్త వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠలేశ్వర్,కోశాధికారిగా గడ్డం రాజు ను ఎంపిక చేశారు.మండల మహిళా సంఘం కమిటీ అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి,ప్రధాన కార్యదర్శిగా స్వప్న,కోశాధికారిగా జ్యోతి నియమింపబడ్డారు. అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఇందులో భాగంగా కొత్తపల్లి, పాపన్నపేట,చీకోడ్ సొసైటీ అధ్యక్షులు రమేష్ గుప్త,మల్లేశం,దత్తరాజు,పాపన్నపేట గ్రామ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ గుప్త,సంఘం నాయకులు అశోక్,రాజ్ కుమార్,రవీందర్,శ్రీనివాస్,రాములు ఉన్నారు.

# జంబిగీలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు





**రాయికోడ్, మార్చి 24, (జనం సాక్షి)** మండల పరిధిలోని జంబిగి కే గ్రామము లో ఆదివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు శ్రీనివాస్, రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల కరస్పాండెంట్ కే పాండు ల ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతిక రంజాన్ పండుగ అన్నారు. అనంతరం మైనార్టీలు మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పండ్లను తినిపించుకున్న అనంతరం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే విటల్ రెడ్డి, నాయకులు ఒగ్గు మాణిక్యయ్య, లింగంపల్లి శ్రీనివాస్, ఒగ్గు విటల్, లింగంపల్లి దత్తు, మాజీ ఉపసర్పంచ్ దేవదాస్, నాయకులు దయానంద్, బి గోపాల్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ ప్రారంభించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చ్ 24 (జనంసాక్షి) :** నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేసే నాయకులు.. పేద ప్రజల సంక్షేము కోసం ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సొంత నిధులతో అంబులెన్స్ ను అందించడం మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మెదక్ జిల్లా ప్రజలు ఎంతో రుణపడి వుంటరాని మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్టాస్ రాధ మల్లేశ్ గౌడ్ అన్నారు. అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే నాయకులు ఎంపీ రఘునందన్ రావు అని తెలిపారు. సోమవారం మెదక్ పట్టణ ములోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నూతన అంబులెన్స్ ను జిల్లా అధ్యక్షుడు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వాల్టాస్ మల్లేష్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో కల్సి బీజేపీ నాయకులు అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన పురస్కరించు కొని ఎంపీసొంత నిధులతో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు ఏడు నూతన అంబులెన్స్ ల ను ఎంపీ రఘునందన్ రావు అందించినట్లు తెలిపారు.. మెదక్ ఏరియా ఆసుపత్రిలో నూతన అంబులెన్స్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్డాస్ మల్లేష్ గౌడ్ బిజెపి శ్రేణులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్డాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సేవలో ముందు వుండే నాయకుడు ఎంపీ రఘునందన్ రావుని అన్నారు. మెదక్ పార్లమెంట్ నుంచి ఎంపీగా గెలిచిన సంవత్సరంలోపు ప్రజా సేవలో చేసిన వ్యక్తి రఘునందన్ రావుని పేర్కొన్నారు. గ్రామాలలో ఎన్ఆర్ఈజీ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యకర్తలను సైతం లెక్కచేయకుండానే పనిచేస్తున్నారంటు మండిపడ్డారు. రాష్ట్రనికి కేంద్ర ప్రభుత్వనిధులు కాంగ్రెస్ అన్న చందంగా ఉందన్నారు. బిజెపి నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు నాయని ప్రసాద్, సుభాష్, చంద్ర గౌడ్, ఎంఎల్ఎన్ రెడ్డి, నల్లాల విజయ్ కుమార్ కాశినాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కంప్యూటర్ బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా సెక్టోరియల్ అధికారులు రామస్వామీ, భాస్కర్



**కోహెడ, మార్చి 24 (జనంసాక్షి) :** మండలంలోని వింజపల్లి గ్రామములోని పెరుకలగడ్డ పాఠశాలలో సోమవారం జిల్లా సెక్టోరియల్ అధికారుల, మండల విద్యాధికారి రాళ్ళబండి పద్మయ్య సమక్షంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే సాఫ్ట్ వేర్ ఆధారిత కంప్యూటర్ బోధన విధానాన్ని ప్రారంభించారు.దీని ద్వారా ఎఫ్ఎల్ఎన్ విధానంలో విద్యార్థులకు సులభతరంగా బోధనను అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థి వ్యక్తిగత అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడం, ఎఫ్ ఎల్ ఎన్ విధానంలో విద్యార్థులు చేస్తున్న లోపాలను సవరించడం,విద్యార్థుల విద్యా స్థాయిని ఈ సాఫ్ట్ వేర్ గుర్తిస్తుందని అన్నారు. పాఠశాలకు కంప్యూటర్లను అందించిన దాతలు కర్ణ కంటి మంజులా రెడ్డిని, గ్రామస్తులు



నేదునూరి సదానందం ను జిల్లా అధికారులు,మండల విద్యాధికారి రాళ్ళబండి పద్మయ్య, గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారి మాట్లాడుతూ దాతలు అందించిన కంప్యూటర్ల ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే సాఫ్ట్ వేర్ ద్వారా ఎఫ్ఎల్ఎన్ విధానంలో విద్యార్థులకు బోధన అందించాలని, ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రవివర్మను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు పి.రామస్వామి, బేతి భాస్కర్, డిసిఇబి సెక్రెటరీ వీరేశం, మండల విద్యాధికారి ఆర్.పద్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రవివర్మ, ఏఏపిసి చైర్మన్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు రవి, దివ్య, సిఆర్పి శ్రీనివాస్, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్

## మాజీ మంత్రి జ్ఞాపకార్థం చేర్యాలలో చలివేంద్రం ఏర్పాటు



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 24 :** వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని చేర్యాల మున్సిపల్ కమిషనర్ చుంచు నాగేందర్ అన్నారు. సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంగడి బజారు లో మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి – రమాదేవి జ్ఞాపకార్థం ఆయన మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ నాగేందర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి-అనిత కుమారుడు నిమ్మ నిఖిల్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేందర్ మాట్లాడుతూ. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నిఖిల్ రెడ్డి ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు.



ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం ప్రయాణికుల రద్దీ ఉంటుందని, వేసవికాలంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు యువజన నాయకుడు నిమ్మ నిఖిల్ రెడ్డి తెలిపారు. బాటసారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అర్హులైన అందరికీ రాజీవ్ యువ వికాసం



**శ్రీరంగాపూర్ మార్చి 24 (జనం సాక్షి) :** వనపర్తి నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న సందర్భంగా ధన్యవాదాలు తీర్మానం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి, ఎమ్మెల్యే మెగా రెడ్డి గారికి వనపర్తి నియోజకవర్గ యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాల రూపంలో పథకాలను అందజేస్తున్నామని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామన్నారు.రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని,ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు.60 నుంచి 80 శాతం వరకు రాయితీతో,ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని,ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందనీ, జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది అని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ఇప్పటి వరకే 56వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తు, ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పురి రమేష్, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చందు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పండ్ల పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**జడ్చర్ల, మార్చి 24 (జనం సాక్షి):** రంజాన్ మాసం పురస్కరించుకొని మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి గత 19 సంవత్సరాలుగా ప్రతిఏటా జడ్చర్ల నియోజకవర్గంలోని మసీదుల వద్ద ముస్లిం సోదరులకు అందిస్తున్న పండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని పలు మసీదుల వద్ద బిఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, నాయకులు రఘుపతి రెడ్డి, రామ్మోహన్, హాఫీజ్ ఉర్ రహమాన్, ప్రనిల్ చందర్, శ్రీకాంత్, కొండల్, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఆశవర్కర్ల ముందస్తు అరెస్టు



**రేవల్లి, మార్చి 24 (జనంసాక్షి) :** గోపాలపేట మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఆరోగ్య శాఖ సంబంధించిన ఆశావర్కర్లు సోమవారం హైదరాబాదులోని కోటిలో గల కమిషనరేట్ ముందు ధర్నా చేయడానికి తరలి వెళ్తున్న సందర్భంగా గోపాలపేట పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ వేతనాలను పెంచాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఉద్యోగాలను నిర్వహిస్తున్నామని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఆశ వర్కర్లు రాత్రి, పగలు లేకుండా వైద్యపరంగా విధులు నిర్వహిస్తున్నామని అన్నారు. అక్రమ అరెస్టులతో అణచివేయాలని చూస్తే మా ఉద్యమం మరింత పెద్ద ఎత్తున చేస్తామన్నారు. అరెస్టు అయిన వారిలో గోపాలపేట మండలంలోని గ్రామాలకు చెందిన ఆశ వర్కర్లు ఉన్నారు.



## అనాథలను ఆదుకోవాలి: డాక్టర్. ప్రేమ్ కుమార్

**మల్దకల్ మార్చి 24(జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలోని తల్లిదండ్రులు లేని ముగ్గురు పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన గ్రామానికి చేరుకొని తల్లిదండ్రుల లేని పిల్లలను పరామర్శించారు.కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో తల్లి తండ్రిని కోల్పోయి నిస్సహాయలై ఉన్న ముగ్గురు అనాథ పిల్లలను ప్రభుత్వం ఆదుకొని వారికి గురుకుల సీట్లు ఇప్పించాలని ముగ్గురు పిల్లలకు మంచి విద్య,వసతి అందించినట్లు ఉంటుందని,ఈ విషయమై కలెక్టర్ తన విశేష అధికారాన్ని ఉపయోగించి ముగ్గురు పిల్లలకు సీట్లు ఇప్పించాలని ఒక ప్రకటనలో సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.



## చనిపోయిన కోళ్ల వ్యర్థాలు కాలువలో పడేసిన పౌల్ట్రీ యజమానులు

**రేవల్లి, మార్చి 24 (జనంసాక్షి) :** రేవల్లి మండల కేంద్రంలోని పౌల్ట్రీ యజమానులు చనిపోయిన ఫారం కోళ్లను వందల సంఖ్యలో బొంతగట్టు కెనాల్ కాల్వలో గుర్తు తెలియని పౌల్ట్రీ యజమానులు పడేస్తున్నారు. దీంతో పంట పొలాలకు వెళ్లే సాగునీరులో కోళ్ల వ్యర్థాలతో కలుషితమై ప్రవహిస్తుంది. కొందరు రైతులు పంట పొలాల్లో పనులు చేసేటప్పుడు సాగునీటిని కూడా తాగుతుంటారు. రోడ్డు మార్గం కెనాల్ కాల్వ ఉండడంతో దుర్వాసనకు వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి, కోళ్ల పౌల్ట్రీ యజమానులకు, చికెన్ షాప్ యజమానులకు చనిపోయిన కోళ్లను సాగునీటి కాలువలో, ప్రజలు తిరిగే స్థలలో పడేయకుండ మట్టిలో పూడ్చాలని చుట్టుపక్కల గ్రామస్తులు, రైతులు కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



**ఉర్కొండ మార్చి 24 ( జనం సాక్షి ) :** మండలంలోని గుండ్లగుంటపల్లి, నర్సంపల్లి గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. గుండ్లగుంటపల్లి నుండి రెడ్యానాయక్ తాండా వరకు ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. తరువాత గుండ్లగుంటపల్లి, నర్సంపల్లి నర్సరీలను సందర్శించి నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యకం చేస్తూ వారం రోజుల్లోగా నిర్వహణ మెరుగుపరుచుకోవాలని లేదంటే చర్యలు తీసుకుంటానని హెచ్చరించడం జరిగింది. అనంతరం నర్సంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొను పనులను పరిశీలించడం జరిగింది. ఇండ్ల నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించాలని లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. గ్రామంలో రోడ్లపై మురుగు నీరు పారుతుండటంతో సంబంధిత ఇంటి యజమానులకు నీరు రోడ్లపై నిల్వ ఉండటం దోమలు ,ఈగల వల్ల వ్యాధులు సంభవిస్తావని ఇంకుడు గుంతలు నిర్మించుకొనుటకు సూచించనైనది. ఈ కార్యక్రమంలో సాయిరూప, మంజుల పంచాయతీ కార్యదర్శులు, భారతమ్మ టి. ఏ.జగన్ లాల్, ఈ సి, కళమ్మ, ఎఫ్, ఏ. లు పాల్గొన్నారు.

## యాంత్రీకరణ వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు చేసుకోండి

**మల్దకల్ మార్చి 24 (జనంసాక్షి)** యాంత్రికరణలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2024- 2025 మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పై ఉప -మిషన్ పథకం ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. మండల పరిధిలో మహిళ రైతులకు రాయితీపై అందించనున్నారు.బ్యాటరీ స్ప్రేయర్లు 07, రోటవేటర్లు 03, తైవాన్ ప్రేయర్లు 07, అంతేకాకుండా కల్టివేటర్, ఎంబిప్లగ్గు,కేజీ వీల్సు 04 ఉన్నాయి.ఈ రాయితీ పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదు ఉండాలని,భూమి పాసుబుక్, ఆధార్ కార్డ్, ట్రాక్టర్ అర్ సి ట్రాక్టర్కు సంబంధించిన పనిముట్లకు మాత్రమే దరఖాస్తులు ఈనెల26 తారీకు లోపల తమ గ్రామాలకు సంబంధించిన మీ వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయగలరు.ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు.

# అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన జూపల్లి అరుణ్





**చిన్నంబావి (జనం సాక్షి) :** చిన్నంబావి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా చిన్నంబావి చౌరస్తా లో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం %డ% చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జూపల్లి అరుణ్ కుమార్ పాల్గొనడం జరిగింది. వారికి కొత్త కళ్యాణ్ రావు ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూపల్లి అరుణ్, కొత్త కళ్యాణ్ కుమార్ తో కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. తర్వాత అంబలికేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వాటితో పాటు మరెన్నో సేవాకార్యక్రమాలు చేయాలని జూపల్లి అరుణ్ అన్నారు. ఈసందర్భంగా కొత్త కళ్యాణ్ కుమార్ కేక్ కట్ చేసి అందరికీ పండ్లు, అంబలి వితరణ చేసి తొలకరి జల్లులు వచ్చే వరకు ఈ అంబలి మరియు నీళ్ల కేంద్రం ఉంటుంది అని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# టిబి సేవలు అందించిన అధికారులకు ప్రశంస పత్రాలు




**మల్దకల్ మార్చి 24 (జనంసాక్షి)** ప్రపంచ టిబి దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో టీబి ర్యాలీ నిర్వహించి ప్రతిభ కనబరిచిన ఆరోగ్య సిబ్బందికి ప్రతిభ పురస్కారములు అందజేశారు.మల్దకల్ మండల వైద్యాధికారిణి స్వరూప రాణికి 2024 సంవత్సరానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 125 పైచిలుకు టిబి ( క్షయ వ్యాధి) కేసులకు చికిత్సలు, సేవలు అందించినందుకు గాను గుర్తించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టీబీ నోడల్ పర్సన్ సూపర్వైజర్ శ్రీధర్,తాటికుంట సెంటర్ ఏఎన్ఎం శివజ్యోతి,మద్దెలబండ ఆశా కార్యకర్త సునిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్ ఆంజనేయులు, టెక్నీషియన్ రామస్వామిలకు ప్రశంసపత్రాలు అందజేశారు.

డాక్టర్ స్వరూప రాణికి ఈ అవార్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అన్ని విభాగాల సిబ్బంది,క్షేత్రస్థాయి10 సబ్ సెంటర్లో పని చేస్తున్న అందరు సిబ్బంది వల్ల వచ్చిందన్నారు. 2025 సంవత్సరానికి క్షయ వ్యాధి నిర్మూలన దిశగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.



## భద్రత పథకం ద్వార పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా

**వనపర్తి క్రైమ్, మార్చి 24 జనంసాక్షి :** పోలీసు భద్రత పథకం పోలీసు కుటుంబాలలో కొత్త వెలుగులు నింపుతూ, ఆర్థిక భరోసా కల్పిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు,పిసి-508 కుటుంబానికి పోలీసు భద్రత నుండి మంజూరైన 8 లక్షల చెక్కును, శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి , కుమార్తె , సాహితి వారి కుటుంబసభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భద్రత చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అదే విధంగా భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమములో పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఉన్నారు.

## పేటలో అగ్ని వీర్ ఎంపికకు ఉచిత స్టడీ తరగతులు ప్రారంభం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉచిత స్టడీ తరగతులను స్థానిక అశోక్ నగర్ లయన్స్ క్లబ్ భవనంలో సోమవారం ప్రారంబించారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది అగ్ని వీర్ నోటిఫికేషన్ కు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ తరగతులను నిర్వహిస్తున్నారు.ఇప్పటికే ఎంతో మంది నిరుద్యోగ యువత వారియ ర్స్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో ఉచిత స్టడీ తరగ తుల ద్వారా అలాగే ఉచిత ఫిజికల్ ఫిట్నెస్ శిక్షణ ద్వారా రక్షణ సంబంధిత ఉద్యోగాల్లో రాణించారు. తాజాగా వెలువడిన అగ్ని నోటిఫికేషన్ దృష్టిలో ఉంచుకొని ఉచిత స్టడీ తరగతులను అశోక్ నగర్ లోని లయన్స్ క్లబ్ భవన్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ అంజనేయులు ఆర్మీ మాట్లాడుతూ ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు 90862 71418 సంప్రదించాలని కోరారు. వెనకబడిన నారాయణపేట జిల్లాలో నిరుద్యోగ యువతను రక్షణ రంగంలో రాణించాలని తమ లక్ష్యమని తెలిపారు.




## ఆశ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### కమిషనరేట్ ముట్టడి భగ్నం చేయడం ఎంతవరకు సమంజసం

**చారకొండ, మార్చి 24 (జనంసాక్షి)** ఆశ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ కమిషనర్ ముట్టడి కార్యక్రమాన్ని పిలుపులో భాగంగా ఆశ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆశ కార్యకర్తలు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలను పోలీసులు వారి ఇండ్లకు వెళ్లి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు . ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని అన్నారు . ప్రభుత్వం నెలకు 18 వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అరెస్టు అయిన వారిలో ఆశ కార్యకర్తలు రాములమ్మ ,సత్యవతి, సువర్ణ, భాగ్యమ్మ ,రాణి ,సుజాత ,జ్యోతి, సువర్ణ ,యాదమ్మ ,బాలద్ధ తదితరులు ఉన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**జడ్చర్ల, మార్చి 24 (జనం సాక్షి):** మండల పరిధిలోని మాటుబండ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీ డీకే అరుణ నిధులతో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 9 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు సోమవారం బిజెపి నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల అభివృద్ధికి ఎంపీ డీకే అరుణ భారీగా నిధులు సమకూరుస్తున్నారని, కేంద్రం నిధులతోనే పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మండల నాయకులు శివశంకర్ రెడ్డి, బిజెపి గిరిజన మోర్చా నాయకులు మురళి నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ దీపక్ రాథోడ్, రాములు, శ్రీను, శ్రీకాంత,భీముడు, రవి, బిజెపి కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు విరాళం



**చారకొండ, మార్చి 24 (జనంసాక్షి)** మండలంలోని జే పల్లి పంచాయతీ పరిధిలో నెమలిగుట్ట తండాలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు రూ. 1,10,116 అందజేశారు తన వంతుగా ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జూపల్లి భాస్కర్ రావును తండావాసులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



## అక్రమ కట్టడాలు కూల్చివేత

**చిన్నంబావి (జనంసాక్షి) :** చిన్నంబావి మండల కేంద్రంలో అక్రమంగా నిర్మించినటువంటి కట్టడాలను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి కూల్చివేయడం జరిగింది. చిన్నంబావి గ్రామంలో ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 195 నందు 0.19 గుంటల స్థలంలో చిన్నారెడ్డి s/o నర్సింహారెడ్డి, మేకల కృష్ణయ్య s/o పాపయ్య అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయడం జరిగింది.

